విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:221 | volume: 1, Issue:221 | మంగళవారం 10 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

## ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ



**-పలు స్టేడియంల ఆధునీకరణపై సమీక్ష...**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**

**హైదరాబాద్:** ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే క్రీడాకారులు ఎదగాలని, భవిష్యత్తులో ఒలింపిక్స్ మరియు కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. క్రీడాశాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఈ మేరకు అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో ప్రతిపాదించిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాల మైదానాలు, శిక్షణ సదుపాయాలు, వసతి గృహాలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూనివర్సిటీ నిర్మాణానికి సంబంధించిన పలు నమూనా రూపకల్పనలను పరిశీలించి అధికారులు పలు సూచనలు అందించారు.గచ్చిబౌలి అవుట్డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతో పాటు అక్కడే ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సముదాయం, హాస్టల్ భవనాలు, వివిధ క్రీడా మైదానాలు మరియు శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ చర్యలతో రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్నగర్ స్టేడియంలను ఆధునీకరించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు శివసేనారెడ్డి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జి. కిషోర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయ్‌కు మరోసారి సీబీఐ నోటీసులు



**-మరోసారి విచారణకు సమన్లు...**
**-ఈ నెల 10న హాజరు కావాలని ఆదేశం...**
**-ప్రచార సభలో జరిగిన ఘటనపై దర్యాప్తు...**

**ఢిల్లీ:** గత సంవత్సరం తమిళనాడులో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 10న విచారణకు హాజరు కావాలని సమన్లలో పేర్కొంది. ఈ కేసులో భాగంగా ఇప్పటికే ఒకసారి విజయ్‌ను విచారించిన సీబీఐ, తాజాగా మరోసారి ప్రశ్నించేందుకు నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభలో భారీగా జనసందోహం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మొత్తం 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో కేసును సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించారు.దర్యాప్తు ప్రక్రియలో భాగంగా జనవరి నెలలో రెండు సార్లు విజయ్‌ను విచారించారు. ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో అధికారులు అతడిని ప్రశ్నించారు. సభ నిర్వహణలో తీసుకున్న భద్రతా చర్యలు, జనసందోహ నియంత్రణ ఏర్పాట్లు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు విజయ్‌ను మరోసారి విచారణకు పిలిచినట్లు అధికారులు తెలిపారు. ప్రచార సభకు సంబంధించిన అనుమతులు, వేదిక ఏర్పాట్లు, పార్టీ నిర్వహణ విధానం, అలాగే తమిళనాడు ప్రభుత్వ పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

## ఢిల్లీ నుంచి బయల్దేరిన విమానం యూటర్న్




**న్యూఢిల్లీ:**ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు పలు గల్ఫ్ దేశాలు తమ గగనతలాలను మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రభావితమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ నుంచి మాంచెస్టర్‌కు బయల్దేరిన ఒక విమానం మధ్యలోనే యూటర్న్ తీసుకోవాల్సి వచ్చింది. విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి మాంచెస్టర్‌కు బయల్దేరిన ఇండిగో సంస్థకు చెందిన విమానం పశ్చిమాసియా గగనతలాలు మూసివేయడంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది. గల్ఫ్ ఆఫ్ అడెన్ మరియు ఆఫ్రికా మీదుగా ప్రయాణిస్తూ దాదాపు ఏడు గంటల పాటు ప్రయాణించింది. ఇథియోపియా సరిహద్దులోకి ప్రవేశించే సమయంలో ఆ దేశ ప్రభుత్వం కూడా గగనతల ఆంక్షలు విధించింది.పయాణాన్ని తిరిగి ప్రారంభించే అవకాశాలపై సంబంధిత దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు ఇండిగో సంస్థ వెల్లడించింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం అంతర్జాతీయ విమాన రవాణాపై కూడా పడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇరాన్ క్షిపణి దాడిలో భారతీయుడు గాయపాటు



**టెల్ అవీవ్:**ఇరాన్ క్షిపణి దాడి కారణంగా ఇజ్రాయెల్‌లో ఒక భారత పౌరుడు గాయపడ్డాడు. క్షిపణి నుంచి వచ్చిన శకలాలు తగలడంతో అతడి మెడకు తీవ్ర గాయమైనట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఆదివారం ఈ ఘటన జరగగా వెంటనే అతడిని టెల్ అవీవ్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో అతడికి శస్త్రచికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే గాయపడిన భారతీయుడి పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వారు తెలిపారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. అవసరమైన సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించిన భట్టి విక్రమార్క



**-కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు...**
**-నూతన దంపతులకు ఆశీస్సులు కోరిన భట్టి...**
**-రాష్ట్ర బడ్జెట్‌కు ముందు దేవుడి ఆశీర్వాదాలు కోరిన మంత్రి...**

**తిరుమల:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సూర్య విక్రమాదిత్య, సాక్షి దీర్ఘాయుష్షుతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ దర్శనం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను త్వరలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమగ్ర వృద్ధిని సాధిస్తూ తెలంగాణను ప్రపంచ స్థాయిలో పోటీ పడే రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో దేవుడి ఆశీర్వాదాలు కోరినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి లైసెన్స్
## అందజేసిన కేంద్ర మంత్రి




**- డీజీసీఏ ఏరోడ్రోమ్ లైసెన్స్ స్వీకరించిన నోయిడా విమానాశ్రయం...**
**- ఆసియాలో అతిపెద్ద విస్తీర్ణం కలిగిన విమానాశ్రయ ప్రాజెక్టు...**
**- దేశ విమానయాన రంగ అభివృద్ధికి కీలక కేంద్రం...**

**న్యూఢిల్లీ:**నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం (జేవర్) త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్‌ను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయ నిర్వాహకులతో సమావేశమై మిగిలిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జేవర్ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే అత్యంత కీలకమైన విమానయాన ప్రాజెక్టుల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని మంత్రి తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద విస్తీర్ణం కలిగిన విమానాశ్రయ ప్రాంతంగా ఇది రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని ప్రధాన విమానయాన కేంద్రంగా అభివృద్ధి చేస్తూ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ కేంద్రాలు, ఎయిర్ కార్గో సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా దేశ విమానయాన రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందని రామ్ మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తూ దేశంలో కనెక్టివిటీని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన అన్నారు.

## జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు







అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి అబాకస్ లో ఇద్దరు ప్రథమ టాపర్లుగాహా ఛాంపియన్ షిప్ సాధించగా, వేదిక్ మ్యాథ్స్ లో ఒకరుహా ద్వితీయ టాపర్ గా నిలిచి బెస్ట్ పర్ ఫార్మెర్ అవార్డులతో పాటు రివార్డు(నగదు పారితోషికం) లను అందుకొని అంతర్జాతీయ స్థాయికి ఎంపికకాగా, ముగ్గురు విద్యార్థులు జీనియస్ అవార్డులు సాధించి ప్రత్యేక బహుమతులతో విజయభేరి మ్రోగించారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి పి.యన్.యం. ఉన్నత పాఠశాలలోహాఆదివారం విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్హాపోటీలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె. రుగ్వేద (సీనియర్ లెవెల్ 2) వి.సాధ్వి (సీనియర్ లెవెల్ 5 ) ఇద్దరుహావిద్యార్థులుహాఅబాకస్ జాతీయ స్థాయిలో టాపర్లుగాహానిలిచి ఛాంపియన్ షిప్ అవార్డుతో పాటు రూ. 5000/- రివార్డ్ (నగదు పారితోషికం) మరియు వేదిక్ మ్యాథ్స్ లో హాజి.అద్వైత్ రెడ్డి (వాల్యూమ్ 6) ద్వితీయ టాపర్ గా నిలిచి బెస్ట్ పర్ ఫార్మెర్ అవార్డుతో పాటు రూ. 2000/- రివార్డ్ (నగదు పారితోషికం) సాధించగా అబాకస్ లో బి. ప్రహర్ష (జూనియర్ లెవెల్ 2) యస్. అధిత్య (జూనియర్ లెవెల్ 4) వేదిక్ మ్యాథ్స్ లో బి.లక్ష్మి ప్రసన్న (వాల్యూమ్ 2) తృతీయ స్థానంలో నిలిచి జీనియస్ అవార్డులను ముఖ్య అతిథి నిసా జాతీయ ప్రతినిధి డాక్టర్ జె.యస్. పరంజ్యోతి,విశ్వం ఎడ్యుటెక్ వ్యవస్థాపకులు ప్రసాద్ మేనేజింగ్ డైరెక్టర్ యం.సతీష్ బాబు,సీఈఓ యం. హరిచరణ్ లు విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సంతోషం వ్యక్త పరుస్తూ విద్యార్థులను అభినందించడమైనది. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ ప్రాంతీయ సమన్వయ కర్తలు మారుతీ, వినాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి





**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి.సుధాకర్ ( మన వార్త) మార్చి 9** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను ఆలకించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఇందల్వాయి, సిరికొండ, జక్రాన్ పల్లి, మోపాల్, డిచ్ పల్లి, నిజామాబాద్ రూరల్, ధర్పల్లి తదితర మండలాలకు సంబంధించిన గ్రామాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ మేరకు వారి సమస్యలను విని..వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తక్షణ పరిష్కారానికి యోగ్యమైన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి..



**రాయపోల్ మార్చి 9 (మన వార్త):**ప్రణాళిక బద్ధంగా గ్రామస్తుల సమిష్టి సహకారంతో గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం అహ్మద్ నగర్ గ్రామ సర్పంచ్ షేక్ అలీ అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్. ఉప సర్పంచ్ పాటన్ రోకియా అలీ తో కలిసి గ్రామస్తులతో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో తీసుకపోవడానికి గ్రామస్థ సహకారం ఎంతో అవసరం ఉ ందన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపనులకు పెద్దపిట్ట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గల్లి గల్లి పరిశుద్ధంగా ఉంచుకోవాలని. మూరికి కాలువల్లో చెత్తాచెదారం వేయకూడదని. ప్రతి వాడను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు రావని. గతంలో డెంగ్యూ వ్యాధితో గ్రామస్తులు అనేక బాధలు పడ్డారని గుర్తు చేశారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఇంటింటా మంచినీరు సరఫరా చేసే విధంగా పంచాయతీ పాలకవర్గం. అధికారుల సహకారంతో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ ని ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణ కొనసాగుతుందన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రణాళిక బద్ధంగా చేపడితే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతాయని గుర్తు చేశారు. 99 రోజుల్లో ప్రజా పాలన ప్రణాళిక పాలన కొనసాగుతుందని గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్రామస్తులు. అంగన్వాడి టీచర్లు. ఆశ వర్కర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం



**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత....**

**మధిర, మార్చి9( మన వార్త) :**బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని హెచ్‌పివి టీకా క్యాన్సర్ వ్యాధికి ఒక వరం అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్)టీకా కార్యక్రమాన్ని సోమవారం మధిర వంద పడకల ఆసుపత్రిలో చైర్మన్ సామినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని,విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది అని హెచ్‌పివి టీకాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనధని కుమార్, కౌన్సిలర్లు,హాస్పటల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బేగంపేట విద్యార్థిని ప్రతిభ

**-వరుసగా రెండోసారి కలాం వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థిని...**

**రాయపోల్, మార్చి 9 మన వార్త:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం బేగంపేట ఉన్నత పాఠశాలకు




చెందిన విద్యార్థిని వరుసగా రెండోసారి కలాం వరల్డ్ రికార్డు సాధించింది. దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి గ్రామానికి చెందిన పంజాల కార్తీక బేగంపేట ఉన్నత పాఠశాలలో 9వ తరగగతి చదవుతున్నది. ఇటీవల ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన పోటీల్లో ఆవర్తన పట్టికలోని 118 మూలకాలను, వాటి సంకేతాలను, పరమాణు భారాలకు కార్తీక కేవలం 35 సెకండ్లలో చెప్పి రికార్డు నెలకొల్పింది. దీంతో నిర్వాహకులు కార్తీకకు కలాం వరల్డ్ రికార్డు అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును ఆదివారం సాయంత్రం చెన్నైలో జరిగిన కార్యక్రమంలో కార్తీకకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్తీకను గౌడ్ టీచర్ భాస్కర్ రెడ్డి, బేగంపేట పాఠశాల హెడ్ మాస్టర్ ప్రమీల, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి అధికారి హాజరు కావాలి...

**-హాజరుకాని అధికారుల వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తాం తహసిల్దార్ మాలతి....**

**చిన్న శంకరంపేట మార్చి 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకర్పేట మండల కేంద్రంలోని స్థానికత తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించారు, మండలంలోని అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావలసి ఉండగా కేవలం




నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరి హాజరు కావాలని హాజరుకాని అధికారుల వివరాలను ఉన్నత అధికారులకు నివేదించడం జరుగుతుందని ప్రతి అధికారి విధిగా ప్రజావాణి కార్యక్రమం పాల్గొనాలని ఆమె అధికారులు సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా కేంద్రానికి వెళ్లి ఫిర్యాదులు అందిస్తే సమయం వృధాతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఏ శాఖకు సంబంధించిన సమస్యలైన ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని ప్రజావాణిలో మండలంలోని శాఖల అధికారులు పాల్గొనడం జరుగుతుందని నేడు నిర్వహించిన ప్రజావాణిలో ఒకే దరఖాస్తు రావడం జరిగిందని ఆ దరఖాస్తులు త్వరలోనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానికతహసిల్దార్ మాలతీ తో పాటు ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, నీటి పారుదల శాఖ ఏఈఈ వాసుదేవ్, హౌసింగ్ ఏఈఈ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు పంపిణీ



**బెజ్జంకి, మార్చి 9(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కేరళ జానకి రాజు ఎగ్జామ్ ప్యాడ్,పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రల జానకి-రాజు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు త్వరలో రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండి పెల్లి రమేష్, పవన్, కొండల్ రెడ్డి, వాసవి- వెంకటేష్, మహేష్,సొల్లు బాలయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు నిరహార దీక్షకు తరలి రావాలని పిలుపు




**జహీరాబాద్, మార్చి 9 (మన వార్త):** వికలాంగు లకు పెన్షన్ పెంపు కోరుతూ మార్చి 13 న చేస్తున్న నిరాహార దీక్షకు వికలాంగులు భారీ ఎత్తున తరలి రావాలని ఎన్పిఆర్డీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. వికలాంగుల పెన్షన్ తో పాటు చేయూత పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ మహానగరం ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వికలాంగుల సమస్యను పట్టించుకోవడం లేదని అన్నారు. 2023 డిసెంబర్ నుండే పెన్షన్ పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి హామీని అమలు చేయకుండా వికలాంగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ పెంచుతూ ప్రభుత్వం ప్రకటన చేయాలని నర్సింలు డిమాండ్ చేశారు.

## రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**ఎల్లారెడ్డిపేట మార్చి :09 (మన వార్త ప్రతినిధి)** రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ఈరోజు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99,రోజుల పనులను నిర్వహించిన గ్రామపంచాయతీ సెక్రటరీ రామకృష్ణ గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలోని ఈరోజు గుల్లపల్లి షాపుల ముందు ఉన్నటువంటి కరాబైన ఎలక్ట్రికల్ వస్తువులను మరియు కిరాణం షాపుల ముందు పనికిరాని వస్తువులను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగినది అదేవిధంగా కేరాణం షాపుల ముందు పేరుక పోయినటువంటి చెత్త ఏదైనా ఉంటే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఇలా అన్నారు, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, మరియు పాలకవర్గం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## హ్యాండ్ బాల్ జిల్లా జట్టుకు ఎంపిక




**పెబ్బేరు.మార్చి09(మన వార్త ప్రతినిధి)**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్ల మినీ స్టేడియంలో పురుషుల జిల్లా జట్టు ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎంపికల్లో ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొనగా,వనపర్తి జిల్లాకు చెందిన ఉమా శంకర్ (S/o వెంకటేష్) మరియు హరి ప్రసాద్ రెడ్డి (S/o నాగిరెడ్డి) అద్భుత ప్రదర్శన కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ క్రీడాకారులు ఈ నెల మార్చి 13 నుండి 15 వరకు హైదరాబాద్‌లోని చింతల్ బస్తీ క్రీడా మైదానంలో జరగనున్న 54వ తెలంగాణ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్ మరియు పీడీ సంసర్ అలీ ఒక ప్రకటనలో తెలియజేస్తూ. ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

## గంగమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం




**పెబ్బేరు.మార్చి09(మన వార్త ప్రతినిధి)**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మార్చి 10 నుండి 12 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలు, హోమాలు, శోభాయాత్రలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మార్చి 10 మంగళవారం ఉదయం 9 గంటల నుండి యాగశాల ప్రవేశంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం విగ్రహాల జలాధివాసం, ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మార్చి 11 బుధవారం ఉదయం గణపతి, నవగ్రహ, వాస్తు, కలశ, దుర్గ హోమాలు నిర్వహించడంతో పాటు గంగాదేవి విశేష యజ్ఞం జరగనుంది. సాయంత్రం 4 గంటలకు గంగాదేవి ప్రతిష్ట విగ్రహాన్ని పెబ్బేరు పట్టణ ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా తీసుకువెళ్లన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ధాన్యాధివాసం, శయనాధివాసం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. గంగమ్మదేవి ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణ ముదిరాజ్ కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయ ఉత్సవ కమిటీ, పెబ్బేరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, శ్రీశ్రీశ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే ముదిరాజ్ యువజన సంఘం మరియు గ్రామ పెద్దలు సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

**– హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ...**

**శంకరపట్నం:మార్చి09(మనవార్త ప్రతినిధి)** ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు.ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉర్కోబోమని ఆయన స్పష్టం చేశారు.తిమ్మాపూర్



లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు.ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు.నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు.వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు.ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామివేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని,ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని,మలి,తుది విడుతల్లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో మల్హోత్ర,ఎంపీవో ప్రదీప్,తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు,మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా,డాక్టర్ పుల్లారావు,పశువైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు,పార్టీ నాయకులు పోలు రాము,రమేశ్,చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,ముప్పిడి సంపత్ రెడ్డి,నగునూరి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**–ప్రభుత్వ పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవ వెడుకలు...**

**చేగుంట మార్చ్ 09,( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత




పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, తమ నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల వాతావరణం ఒక్కరోజు పండుగ గా మారిపోయింది. విద్యార్థులు , ఎంఈఓగా వైష్ణవి , ప్రధానోపాధ్యాయులు గావెస్ నిఖిల్ , ఉపాధ్యాయులుగా జోషిక, మనస్విని, శ్రీలత, సాత్విక, లహరి, స్నేహ శ్రీ, లక్ష్మీ ప్రసాద్ వరుణ్ తేజ్ గౌతం యశ్వంత్ రుత్విక్ ఆఫన్, వ్యవహరించారు.ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతుల్లో పాఠాలు బోధిస్తూ,తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. బోధనలో వారు చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అందరినీ మెప్పించింది.విద్యార్థులు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా వివరించడం, తరగతిలో క్రమశిక్షణ పాటించేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, సమన్వయ నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల ఉపాధ్యాయ బృందంఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవాత్ సురేష్ ఉపాధ్యాయులు సుమతి, రజినీదాస్ రామకృష్ణ, సుమలత,మౌనిక,పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు ప్రేరణనిస్తాయని ప్రధానోపాధ్యాయులు నవాతు సురేష్ పేర్కొన్నారు.

# బంజారా కాలనీలో పాదయాత్ర...

**–సమస్యలపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలన...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చు 9 మన వార్త:** అల్వాల్ లోని తుర్కపల్లి బొల్లారం డివిజన్ బంజారా కాలనీ నివాసితుల అభ్యర్థన మేరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాలనీలో పాదయాత్ర



నిర్వహించి పలు సమస్యలను పరిశీలించారు. కాలనీలోని రహదారుల పరిస్థితి, చెట్ల కొమ్మల కత్తిరింపు అవసరం, డ్రైనేజీ సమస్యలు, నీటి నిల్వ ప్రాంతాలు, స్మార్ట్ ఆక్రమణలు, పార్క్ అభివృద్ధి తదితర సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయనకు వివరించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు.పాదయాత్ర సందర్భంగా ప్రెసిడెన్సీ అవెన్యూ కాలనీ నివాసితులు కూడా మాజీ కార్పొరేటర్‌ను కలిసి తమ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు జె.ఎస్. యాదవ్, ఆంద్రూ, నరసింహ, షమీమ్, మొజాం అలీ, ఆగస్టిన్, అరవింద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రెసిడెన్సీ అవెన్యూ కమిటీ సభ్యులు ప్రవీణ్, బంగారు రెడ్డి, రమేష్ నాయుడు, యూసుఫ్ భాయ్, దోరా స్వామి రెడ్డి, నరేష్, మంగీలాల్, సతీష్ తదితరులు హాజరయ్యారు.

# నిజామాబాద్ జిల్లా భీమ్ ఆర్మీ ఇంచార్జ్ గా రమేష్ రావణ్




**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి.సుధాకర్( మన వార్త) మార్చి 9** భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు, ఆజాద్ సమాజ్ పార్టీ నిజామాబాద్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ససాని ఆధ్వర్యంలో, రమేష్ రావణ్ ను జిల్లా భీమ్ ఆర్మీ ఇంచార్చ్ గా నియమించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు గడ్డం రవి, పీస్ అండ్ జస్టిస్ సోషల్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు జామతే ఇస్లామి హింద్ షేక్ హుస్సేన్ సాబ్ కార్యాలయం లో పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఇట్టి నియామకం జరిగింది. కార్యక్రమం లో జహీరోద్దిన్, సయ్యద్ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర కీలకం ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ఆర్ సీ రిపోర్టర్ పి.సుధాకర్(మన వార్త ) మార్చి 9** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ..వాటి పరిష్కారానికి కృషి చేస్తూ..ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా పనిచేసేది మీడియా అని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని స్థానిక బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేయగా.. టీపీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, నగర మేయర్ ఉమారాణి లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సంబధ్భంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు పంచశెట్టి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డా.వాగ్మారే సుభాష్ లతో పాటు కార్యవర్గ సభ్యులను అభినందించి..శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ, శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థల తర్వాత మీడియాను 'నాల్గవ స్తంభం'గా పిలుస్తారని పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు విజయంలో తప్పకుండా ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జర్నలిస్టులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...



**–తహసిల్దార్ మాలతి....**

**చిన్న శంకరంపేట మార్చి 9 ( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ గవ్వలపల్లి చిన్న శంకరంపేట గ్రామాలలో పలు ఎరువులు విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తో పాటు స్థానిక తహశీల్దార్ మాలతీ లు తనిఖీలు నిర్వహించారు, దుకాణాల్లో ఎరువుల నిల్వలు వాటి బిల్లులకు సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ రైతులకు యూరియా ఎరువులను యాప్ ద్వారానే అందించడం జరుగుతుందని, దుకాణ యజమానులు అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లు తెలిసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు, యూరియా నిలువ ఉన్న డీలర్లు మాత్రం కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ప్రజలు అంటున్నారని ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే మాత్రం చర్యలు తప్పవని తెలిపారు, రైతులు యాప్ ద్వారానే యూరియాను బుక్ చేసుకొని అందుబాటులో ఉన్న దుకాణాలలోనే యూరియా కొనుగోలు చేయాలని అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయకూడదని ఎవరైనా అలా విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ ఆధ్వర్యంలో చలో గన్ పార్క్ గోడపత్రికలు ఆవిష్కరణ

**– తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి గారి బాల లక్ష్మి.**

**రాయపోల్ మార్చి 9 (మన వార్త):**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన మిలియన్ మార్చ్ ను స్మరించుకుంటూ ఈ నెల 10న గ్రేట్ మిలియన్ మార్చ్ డేను తెలంగాణ ఉద్యమాకరుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి గారి బాల లక్ష్మి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఛలో గన్ పార్క్ గోడపత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం



పోరాడిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు నివాళులు అర్పించనున్నారు.తెలంగాణ సాధనలో భాగంగా జరిగిన మిలియన్ మార్చ్ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు తిప్పిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మార్చి 10, 2026 న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద గ్రేట్ మిలియన్ మార్చ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. టీయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుచ్చమ్మ ,జేఏసీ నాయకులు పంబాల చిత్తార , లింగారెడ్డి , నాగమణి, అనసూయ, మల్లమ్మ ,యాదమ్మ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి కోసం కృషి



**–సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 9 మన వార్త :**మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే గేట్ల సమస్యల నుండి విముక్తి చేసి "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి"గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ లోని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయంలో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవస్తావా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం లో రైల్వే గేట్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందజేసి సమగ్రంగా చర్చించారు.మల్కాజ్‌గిరి పరిధిలోని పలు రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద వాహనదారులు, ప్రయాణికులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు శాశ్వత పరిష్కారాలు అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తావించినమల్కాజ్గిరి రైల్వే స్టేషన్ పరిసరాల్లో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడం వల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్ కె పురం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేట్ వద్ద పాదాచారులు మరియు ప్రయాణికులు సురక్షితంగా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని కోరారు.ఇప్పటికే తుర్కపల్లి, జనప్రియ మచ్చ బొల్లారం, వాజ్‌పేయి నగర్, సఫిల్‌గూడా ప్రాంతాల్లో ఆర్ యు బి ల కోసం జరిగిన శంకుస్థాపన పనులను వేగవంతం చేయాలని అభ్యర్థించారు.ఈ అంశాలపై స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవస్తావా సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో సంబంధిత శాఖలతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు కిరణ్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, నేమురి శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, బైరు అనిల్, వెంకటేష్, నర్సింగ్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలు చెల్లించకపోతే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవు...



**–ఐకెపి ఎపిఎం రాములు....**

**చిన్న శంకరంపేట మార్చి 9 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్త్రీ నిధి ప్రగతి రుణాలు తీసుకున్న వారు ఋణాలు చెల్లించాలంటూ మండలంలోని కామారం గ్రామంలో రుణాలు చెల్లించని వారికి నోటీసులు అందజేశారు, ఈ సందర్భంగా ఏపీఎం రాములు మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు శ్రీనిధి, రుణాలతో పాటు ఇతర వ్యాపారాల కోసం మొత్తం ఒక కోటి 23 లక్షల రూపాయలు మండల వ్యాప్తంగా బకాయి ఉన్నాయని మార్చి 31వ తేదీ వరకు బకాయి డబ్బులు తప్పకుండా చెల్లించాలని లేకపోతే చెల్లించని వారిపై ఆర్ ఆర్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రుణాలు చెల్లించని వారికి నోటీసులు అందజేయడం జరుగుతుందని సకాలంలో రుణాలు చెల్లించాలని లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాములు తో పాటు సిసి యశోద ఐకెపి సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విజయ విహార్ కాలనీలో 20 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**–స్థానికులతో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సమావేశం...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చ్ 9 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ మచ్చ బొల్లారం మున్సిపల్ పరిధి లోని విజయ విహార్ కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ మరియు డివిజన్ 190, 191 ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్ జితేందర్ నాథ్ కాలనీ నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీ పూర్తిగా నివాసాలతో నిండిపోవడంతో మంచి రోడ్ల అవసరం ఉందని స్థానికులు గత కొంతకాలంగా కోరుతూ వచ్చారని తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత విజయ విహార్ కాలనీలోని అన్ని రోడ్లు అభివృద్ధి చెందుతాయని, దీంతో కాలనీ ప్రజలకు రాకపోకలు మరింత సులభం అవుతాయని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాలనీలోని మహిళలను సత్కరించి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మహిళలు సామాజిక కార్యక్రమాల్లో, కాలనీ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనడం ద్వారా సమాజానికి మంచి దిశను చూపుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చెరుకు నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అకితి రాజి రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ప్రసాద్, సత్యనారాయణ, వేముల రామాదేవి, యాస్మిన్, మన్సూర్, రాజశేఖర్, ఉమ, మహేశ్వరి, భవాని, మంజుల, సుజిత, వాసవి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకటేష్, దేవా, వెంకట్ గౌడ్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పనులకు తమ మద్దతు తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత కాలనీ రూపురేఖలు మారి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## వైకుంఠధామము స్మశాన వాటికలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఎల్లారెడ్డి పేట మార్చి 09 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు 25 లక్షలతో వైకుంఠధామము స్మశాన వాటికలో సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పొన్నాల మన్నెమ్మ తో కలిసి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మర్రి నారాయణరెడ్డి , వార్డు సభ్యులు సతీష్ మల్లేష్ పద్మ జ్యోతి ఆకుల రామచంద్రం కొండ వర్షా గౌడ్ పాశం హరీష్ అందె దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల శ్రీనివాస్ గోగూరి శ్రీనివాస్ రెడ్డి మర్రి శ్రీనివాస్ రెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల ఉచిత దరఖాస్తు సేవలు



**–ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాజిక సేవ...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చ్ 9మన వార్త :** మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన వారికి ఉచితంగా దరఖాస్తు సేవలు అందిస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్ కార్డ్, ఈ-శ్రమ్ కార్డ్, ఆధార్ కార్డ్ తదితర ముఖ్య పత్రాలకు ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. పేద ప్రజలు మరియు రోజువారీ కూలీలు చాలా సందర్భాల్లో సరైన సమాచారం లేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాంటి వారిని గుర్తించి వారికి అవసరమైన పత్రాలు సక్రమంగా సిద్ధం చేసి పూర్తిగా ఉచితంగా దరఖాస్తు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి తమ వంతు సేవ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ అవగాహన లేక చాలా మంది వాటిని వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. అలాంటి అర్హులైన వ్యక్తులను గుర్తించి వారి ఇంటి దగ్గరకు వెళ్లి పథకాల వివరాలు తెలియజేసి, అవసరమైన దరఖాస్తులను ఉచితంగా పూర్తి చేసి అందజేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, పరమేష్, శంకర్ రెడ్డి, సులోచన, శారద, కవిత, దివ్య తదితరులు పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సురేష్ సేవా సమితి చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ప్రయోజనాలు చేరేలా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సర్పంచ్



**జహీరాబాద్, మార్చి 9 (మన వార్త):** గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ రాజు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొగుడం పల్లి మండలం జాడీ మల్కాపూర్ గ్రామంలో తన సొంత నిధులతో 5 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో జరిగే బహిరంగ కార్యక్రమాలను, దొంగతనాలకు పసి గట్టేందుకు సీసీ కెమెరాలు దోహద పడతాయని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏజాజ్ పటేల్, నాయకులు భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ఎంకోజీ, బాగన్న తదితరులు పాల్గొన్నారు.

## సోల్జర్ కి గన్ను -స్టూడెంట్ కి పెన్ను



**కొడిమ్యాల:మార్చి 9 మన వార్త ప్రతినిధి** తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సరస్వతీ కటాక్షం' పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం మహరాజ్ సత్సంకల్పంతో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మరియు మాడల్ స్కూల్ లో పదవ తరగతి స్టూడెంట్స్ కి పెన్నులను పంపిణీ చెయడం జరిగింది. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మొగిలిపాలెం శ్రీనివాస్, నాంపెల్లి శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, బండ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, చెన్నం దేవరాజం, బల్ల అంజన్న మరియు పాఠశాల ఫిజికల్ ట్రైనర్ బూట్ల రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత



**–సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు...**

**మధిర మార్చి 9( మన వార్త ):** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో క్లీన్ & గ్రీన్ కార్యక్రమం పీహెచ్ సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు పాల్గొని తన పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పిఎస్సి ప్రాంగణం శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం అందరూ పరిసరాల పారిశుధ్యంలో భాగస్వామ్యం కలిగి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఎఎన్ఎమ్ రాజేశ్వరి, వార్డు మెంబెర్ లు ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## LS RW నైపుణ్యాలతో ఆంగ్ల భాషలో అద్భుత అవకాశాలు





**–గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాష నైపుణ్యాలు...**

**మన వార్త గంభీరావుపేట మండలం ప్రతినిధి మార్చ్ 9** గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఆంగ్ల భాష నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇంగ్లీష్ LSRW (Listening, speaking, Reading, writing) అంశాలపై విస్తరణ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగ ఉపన్యాసకులు బి రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ఎలగుండ ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ నాయకత్వం వహించారు ఈ సందర్భంగా బి రాజు మాట్లాడుతూ ఆంగ్ల భాషను సమర్థవంతంగా నేర్చుకోవడానికి లిస్టింగ్ స్పీకింగ్ రీడింగ్ రైటింగ్ అనే నాలుగు ప్రధాన నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలిపారు విద్యార్థులు ప్రతిరోజు చదవడం వినడం మాట్లాడటం మరియు రాయడం వంటి అలవాట్లు పెంపొందించుకోవడం ద్వారా ఆంగ్లభాషపై పట్టు సాధించవచ్చు అని సూచించారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమైన తెలిపారు డాక్టర్ ఎలగుండ్ల ఆంజనేయులు కూడా విద్యార్థులు భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు డి రమ్య వాణి డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆది విష్ణు మనోహర్ శ్రీనివాస్ సూ చరణ్ బిక్షమయ్య దీపిక జగన్నాథం అధ్యాపక మరియు అధ్యాపక తలబృందం విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్ల పంపిణీ

**–సరైన విధంగా వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 9 మన వార్త :** దివ్యాంగులు ప్రభుత్వం అందించే ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్లను సరైన విధంగా వినియోగించుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని, వారి అభివృద్ధికి అవసరమైన మార్గనిర్దేశం మరియు సహాయ సహకారాలను అందించేందుకు జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ ముందుంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. అల్వాల్‌లోని సఖి సెంటర్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ట్రైసైకిళ్లు 56, వీల్ సైకిళ్లు 14 అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్‌తో కలిసి కలెక్టర్ లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శారీరక పరిమితులు ఉన్నప్పటికీ దివ్యాంగులు మానసికంగా ధైర్యంగా ఉండి తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. మానసిక ధైర్యం ఉంటే అవకలనం అడ్డంకి కాదని, దివ్యాంగులు విద్య, ఉపాధి, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో కూడా రాణించగలరని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితి కంటే రేపటి రోజుకు మరింత మెరుగైన స్థితిలో ఉండాలనే సంకల్పంతో ముందుకు సాగాలని, అలాంటి ఆలోచనలకు కార్యరూపం దాల్చేందుకు జిల్లా పరిపాలన మీతో కలిసి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగులు ఆర్థికంగా ఎదగడానికి అనేక అవకాశాలు ఉన్నాయని, సొంతంగా చిన్న వ్యాపారం, స్టార్టప్ లేదా దుకాణం ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. అంతే కాకుండా దివ్యాంగుల పిల్లలు చదువులో మరియు కెరీర్‌లో ముందుకు వెళ్లేందుకు అవసరమైన మార్గనిర్దేశం కూడా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కెరీర్ కౌన్సెలింగ్, వివిధ కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ఈసారి ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్లు అందని అర్హులైన దివ్యాంగులకు తదుపరి దశలో తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ సఖి సెంటర్‌ను పరిశీలించి అక్కడి కార్యకలాపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, ఆర్డీఓ ఓం ప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి (డిడబ్ల్యూ.ఓ) శారద తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసిన ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్లతో తమ దైనందిన కార్యకలాపాలు సులభమవుతాయని, జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు దివ్యాంగుల జీవితాల్లో నూతన ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.



## ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...



**నార్సింగి మార్చి 9( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలం భీమ్రావుపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్ ఎం సేహగల్ ఫౌండేషన్ మరియు హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు పరివర్తన ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కిష్టా జనార్దన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళల సాధికారత గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర మరియు వారి సామాజిక ఆర్థిక అవగాహన కల్పించారు, అనంతరం మహిళలను శాలలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ కిష్టా జనార్ధన్ ఎస్ ఎం సెగల్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని వంటింటికే పరిమితం కాకుండా విద్య వైద్యం రాజకీయం తదితర రంగాలలో మహిళలు తప్పకుండా ముందుండాలని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారన్నారు, స్వయం అభివృద్ధి ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు సేహగల్ ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌతమ్, మణిదీప్, విక్రాంత్, విజయ, ప్రజ్ఞ, మితిలేష్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**బెజ్జంకి,మార్చి 9(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నియమ నిబంధనలు పుల్లంగిస్తూ రోడ్డుకు ఆనుకొని అనుమతుల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ రోడ్డుకు ఆనుకొని ఎటువంటి పార్కింగ్ స్థలం లేకుండా చేపట్టే అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ బెజ్జంకి గ్రామ సర్పంచ్, పంచాయితీ ప్రణీత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి నుండి గుండారం, కల్లేపెల్లి,బెజ్జంకి క్రాసింగ్ కి వెళ్లే రహదారిగానుకొని గ్రామపంచాయతీ నిర్మాణ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ రోడ్డు పైనే వాహనాలు పెట్టడం వల్ల, ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండడమే కాకుండా, గ్రామపంచాయతీ చట్టాలను, భవన నిర్మాణ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించడం అవుతుందని, నిబంధనలు పాటించని నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనియెడల జిల్లా స్థానిక అధికారులపై సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రోడ్డ చరణ్, సురేష్, తిరుపతి, రాకేష్ పాల్గొన్నారు.

# అక్రమ క్వారీలపై చర్యలకు ఎంఆర్ఓ పిర్యాదు

## అధికారుల, నాయకుల అండ ఉందని ఆరోపణలు

**జహీరాబాద్, మార్చి 9 (మన వార్త):** అక్రమంగా కొనసాగుతున్న క్వారీలపై, పశువధ శాల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని న్యాల్కల్ తహసీల్దారుకు మల్గి గ్రామ ప్రజలు పిర్యాదు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామ శివారు విచ్చల విడిగా ఆయా సంస్థల పేరుతో కంకర్ క్రషర్లు, క్వారీలు, పశువధ శాల కొనసాగుతున్నాయి. ఇట్టి సంస్థలు స్థాపించడానికి పలు శాఖల ప్రభుత్వ అనుమతులు



తీసుకుని, స్థానిక ప్రజల అభ్యంతరం లేకుండా నిర్వహించాలి. అలాంటిది తూతూ మంత్రంగా అనుమతులు ఉన్నట్లు చూపుతూ, బడా రాజకీయ నాయకుల అండతో, ప్రభుత్వ అధికారుల సహకారంతో అక్రమంగా క్వారీలు, పశువధ శాల కొనసాగిస్తున్నారని, అక్రమ పరిశ్రమలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం మల్గి గ్రామ ప్రజలు న్యాల్కల్ తహసీల్దారుకు రాతపూర్వక పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా అధికారులు, రాజకీయ నాయకులు అక్రమ పరిశ్రమలు కొనసాగిస్తున్న యజమానులు ఆశ చూపే డబ్బులకు కక్కుర్తి పడి, స్థానిక గ్రామాల ప్రజల ఆరోగ్యాలను లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపిస్తున్నారు. స్థానిక పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో బాధ పడుతున్నారని, పశువధ శాల ద్వారా దుర్వాసన వస్తుందని, కుక్కల బెడద పెరిగిందని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

# ఎల్కతుర్తి రైతువేదికలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం

**ఎల్కతుర్తి మార్చి 09 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంగళవారం ఉదయం 11.00 గంటలకు ఎల్కతుర్తి రైతువేదికలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మండలంలోని సమస్త సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాల్సిందిగా కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్ వెల్లడించారు. కావున సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# గోపాల్పూర్‌లో వారసంత ప్రారంభం ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని సూచన




**ఎల్కతుర్తి మార్చి 09 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాల ప్రజలకు గోపాల్పూర్ గ్రామ పంచాయతీ ముఖ్య ప్రకటన విడుదల చేసింది. గోపాల్పూర్ గ్రామంలో ప్రతి బుధవారం వారసంత (అంగడి) నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం తెలిపారు. గ్రామంలోని శివాలయం వద్ద ఉన్న బతుకమ్మ ఆట స్థలంలో ప్రతి బుధవారం ఉదయం గొర్రెలు, మేకలు తదితర పశువుల క్రయవిక్రయాల కోసం వారసంత ఏర్పాటు చేయనున్నారు. అలాగే సాయంత్రం సమయంలో కూరగాయలు, చిరుధాన్యాలు మరియు ఇతర వస్తువుల క్రయవిక్రయాల కోసం పాత పాల కేంద్రం నుండి పొదుపు సంఘాల ఆవరణలో ప్రత్యేకంగా అంగడి నిర్వహించనున్నారు. ఈ వారసంత 11-03-2026 తేదీన ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ఈ అంగడిని వర్తకులు, వ్యాపారులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం కోరారు.

# సామల జపారెడ్డి తల్లిని పరామర్శించిన తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి



**వెంకటాపూర్ రామప్ప మార్చి 9 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు సామల జైపాల్ రెడ్డి మాతృమూర్తి గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అట్టి విషయాన్నీ తెలుసుకున్న తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి **sc st** అట్రాసిటీ విజిలెన్స్ &మనిటారింగ్ ములుగు కమిటీ సభ్యులు చింత కృష్ణ ఆదివాసి మరియు **mrps** జాతీయనాయకుడు దళితరత్న నెమలి నర్సయ్య మాదిగ తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి కోట సంపత్ ఆదివాసీ అలాగే నాయకపోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ యువసేన వెంకటాపూర్ అధ్యక్షులు ఖమ్మం వెంకన్న నాయకపోడ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ నాయకపోడ్ తదితరులు సామల సరోజన ఆరోగ్యపరిస్థితులు అడిగి పరిమార్చించటం జరిగింది

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 9 మనవార్త** విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహాలలో విద్యార్థుల వసతి గదులను, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి



విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన సదుపాయాలు తరగతి గదుల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు ఏ విధంగా ఉంది అనే అంశాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెనూ ప్రకారమే భోజనం అందించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల సామాజిక అంశాల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ప్లాన్ ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాలు మ్యాప్ ద్వారా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, వసతి గృహ వార్డెన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు అవగాహన సదస్సు



**శ్రీరంగాపురం మార్చి 9 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు అవగాహన సదస్సు 5 రోజులపాటు ఏర్పాటు చేయడం జరిగిందని మండల అధికారులు తెలిపారు. ఈ అవగాహన సదస్సు మార్చి 9వ తేదీ నుంచి మార్చి 13వ తేదీ వరకు కొనసాగుతుందని, గ్రామాల్లోని వివిధ సమస్యల పట్ల, గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణపై, గ్రామపంచాయతీ పరిపాలన ఏ విధంగా నిర్వహించాలని దానిపై శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండల వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఈ యొక్క అవగాహన సదస్సులో ఉత్సాహవంతంగా పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి నారాయణ, ఎంపీఓ రాజు, శ్రీరంగాపూర్ సర్పంచ్ మదిలేటి మరియు అధికారులు, అయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలి



**-సీఐ వెంకటేష్...**

**ఎల్లారెడ్డి పేట మార్చి :09 (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలోని మూడు మండలాల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులకు సహకరించాలని సీఐ వెంకటేష్ ప్రజలను కోరారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చు కుంటూనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏదేని ఫ్రాడ్ జరిగినట్లుగా గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలనీ, పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు శాంతి భద్రతల కొరకై నిరంతరం శ్రమిస్తూనే ఉంటారని సీఐ సర్కిల్ పరిధిలోని ప్రజలకు సూచించారు.

# కొండపోచమ్మ సాగర్ కెనాల్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగపూర్ వినతిపత్రం అందజేసిన రైతులు...**



**చిన్న శంకరంపేట మార్చి 9 ( మన వార్త ప్రతినిధి)** కొండపోచమ్మ సాగర్ కెనాల్ పనులను త్వరగా పూర్తిచేసి చిన్న శంకరంపేట మండలంలోని 40 ఎకరాలకు సాగునీరు అందించాలని రైతులు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అందించారు, చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులు గత ప్రభుత్వం హయాంలో 2019లో కొండ పోచమ్మ సాగర్ నుండి చిన్న శంకరంపేట వరకు కెనాల్ నిర్మాణం కొరకు నోటిఫికేషన్ గెజిట్ ద్వారా సుమారు 40 ఎకరాల భూములు సేకరించి కెనాల్ కాలువ నిర్మాణానికి రైతులు తమ భూములను అందజేశారు, కాలువ నిర్మాణ పనులు 90 శాతం పూర్తికాగా మిగిలిన 10 శాతం పనులు అర్ధవంతరంగా నిలిచిపోయాయి, పనులు పూర్తిచేసి ఇక రైతాంగానికి సాగునీరు అందించాలని రైతులు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగల్ కోరారు నిర్మాణ పనులు చేయడం సాధ్యం కాకపోతే రైతుల ద్వారా సేకరించిన భూమిని తిరిగి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం తీసుకున్న రైతులు బ్యాంకు వడ్డీ ప్రకారం చెల్లిస్తారని జిల్లా కలెక్టర్కు రైతులు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్ చిన్న శంకరంపేట సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి పాపయ్య గారి రాజిరెడ్డి హలవత్ కిషన్ రమేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్ చేయించుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రహీమ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డిపేట మార్చి 09 : (మన వార్తా ప్రతినిధి )**గంభీరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రహీం ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద రెస్టు తీసుకుంటున్నారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు,

# కొత్తగట్టులో ఎమ్మెల్యే పరామర్శ...



**శంకరపట్నం:మార్చి09(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన తణుకు స్వప్న అదే గ్రామానికి చెందిన ఎడ్ల రాజు, చల్లా బాపు రెడ్డి లు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు, కాంగ్రెస్ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, దుర్గపు తిరుపతి, తాడిచెర్ల తిరుపతి, ఎడ్ల కొండల్, గాజుల మహేశ్, షారుక్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 9 (మన వార్తా ప్రతినిధి )**జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహారపదార్థాల నాణ్యత, పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ□ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**రాయపోల్ మార్చి 09 మన వార్త.** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పద్దుతిరుగు పంట దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం తిమ్మక్క పల్లి గ్రామ యువ రైతు భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. యాసంగి సాగులో ఆరుతడి పంటలైన పొద్దు తిరుగుడు పంట కొతకు వచ్చిందని రైతులు అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవివేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతన్నలు ఎంతో కష్టపడి పొద్దు తిరుగుడు పంటలను ఈసారి అధికంగా రైతులు సాగు చేశారని గుర్తు చేశారు. పంట చేతికి వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాయపోల్. దౌల్తాబాద్. తొగుట. మిరుదొడ్డి మండలాల్లో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని. ప్రభుత్వం. జిల్లా అధికారులు ఈ విషయంలో స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన రైతులు దళారులను ఆశ్రయించి మోసపోయారని గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. పొద్దు తిరుగుడు పంట కొనుగోలు తోపాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

## జమ్మికుంట లో 2కె రన్..




**జమ్మికుంట, మార్చి 09( మన వార్త ప్రతినిధి);** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ 2కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ చాలా ముఖ్యమని, వాకింగ్ చేయడం వల్ల ప్రజలు మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వాకర్స్ అసోసియేషన్ నాయకులకు, పలువురు వాకర్స్ కు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్ ఒగ్గు రమేష్, మాచర్ల రాజు, మాజీ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, మార్చి 09( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని వాక్స్ పాప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అగ్నిమాపక విభాగం అధికారులు సోమవారం విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు మరియు రక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి విషయాలను ప్రాక్టికల్ డెమోతో వివరించారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా భద్రతా అంశాలపై మంచి అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులకు స్కూల్ యాజమాన్యం అభినందిస్తూ, ఫైర్ సర్వీస్ విభాగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్, వాక్స్ పాప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సమల ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనుగు రమణ రెడ్డి, డైరెక్టర్ సమల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సంఘమిత్ర సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ...



**ఇల్లంతకుంట, మర్చి 9(మనవార్త )** ఇల్లంతకుంట మండలంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బూజునూరు గ్రామంకు చెందిన సంఘమిత్ర సొసైటీ ఫౌండర్ సరిగొమ్ముల హరిప్రసాద్ ఎన్.ఆర్.ఐ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఇల్లంతకుంట, సిరిసేడు, కనగర్తి, మల్యాల, రాచపల్లి పాఠశాలల్లో ఈ పరికరాలు అందజేయగా ముఖ్యఅతిథిగా ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరికొమ్ముల మనోహర్, మంద శివశంకర్, మేకల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...




**కమలాపూర్ మార్చి 09 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో ఆవులు, ఎద్దులు, దూడలు మరియు గేదెలకు రేపటినుండి అనగా తేదీ 10 మార్చి 2026 నుండి మండలంలోని అన్ని గ్రామాలలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయబడుతుందని కమలాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమలాపూర్ వెటర్నరీ డాక్టర్స్, అరుకాల బాలకృష్ణ, డా,, కే, ప్లవన్ మంజుందర్, డా,, వి, విక్రం తెలిపారు. ఏ రోజు ఏ గ్రామం అనేది తెలియజేస్తూ ఒక రోజు ముందు ఆయా గ్రామంలో చాటింపు కానీ మైకు ద్వారా గాని తెలియజేయడం జరుగుతుందని పశువుల గుర్తింపు సంఖ్య నమోదు నిమిత్తం రైతులు వారి వారి ఆధార్ కార్డు మరియు ఫోను వెంట తీసుకొని రావాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. పశువులకు ఏ విధమైన జబ్బులు వచ్చిన భవిష్యత్తులో రాకుండా ఉండాలన్నా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఉచిత పశు వైద్య శిబిరాన్ని కమలాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకం:మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్



**కల్వకుర్తి మార్చ్09 మన వార్త ప్రతినిధి** మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి సన్మానం. సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా, ఏఎన్ఎం వరలక్ష్మి, లను స్థానిక వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా ప్రధాన ఆధారస్తంభాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం బలపడటమే కాకుండా సమాజం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్బూల్, బృంగి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద సామాన్య కుటుంబాల ను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండేరాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి. మార్చి 9 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ & స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ గానుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన ఇస్లావత్ ఘస్య నిన్న రోడ్డు ప్రమాదంలో పోచమ్మ గడ్డ తండా చౌరస్తా దగ్గర యాక్సిడెంట్ అవ్వడం జరిగింది హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మరణించారు వారి కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సాయం స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 10 000 పదివేల రూపాయలు ఇవ్వడంజరిగింది. కడ్తాల్ గ్రామానికి చెందిన సభావట్ హనుమ అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి హైదరాబాద్ హాస్పిటల్ మరణించారు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మృతుని ఇంటికి వెళ్లి పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. కేంద్రంలోని మృతుల కుటుంబాలకు సహాయం చేసి తాను మానవత్వాన్ని చాటుకున్నారు జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు. సేవ్య నాయక్ శీను నాయక్. మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్. మాజీ ఉపసర్పంచ్ గోప్య నాయక్. ఉప సర్పంచ్ రమేష్ నాయక్. గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ. పాండు నాయక్. వార్డు సభ్యులు శీను నాయక్. దేవా నాయక్. నాయకులు భిక్య నాయక్. హరిచంద్ నాయక్. రమేష్. శీను. మహేష్ నరేష్. తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ లో బైక్ దొంగల ముఠా గుట్టురట్టు: నిందితుడి అరెస్ట్, 8 బైకుల స్వాధీనం



**గజ్వేల్ మార్చ్ 9 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ పట్టణంలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గజ్వేల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గజ్వేల్ ఏసిపి నరసింహులు గారు వెల్లడించారు. కేసు వివరాలు ఈ నెల 2వ తేదీ రాత్రి, గజ్వేల్ లోని బాలాజీ ఎన్క్లేవ్ నివాసి పురం శెట్టి ప్రవీణ్ కుమార్ తన పల్సర్ బైక్ ను ఇంటి ముందు పార్క్ చేయగా, మరుసటి రోజు ఉదయానికి అది కనిపించకుండా పోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 107/26, **U/Sec** 303(2) కింద కేసు నమోదైంది. నిందితుల గుర్తింపు మరియు అరెస్ట్ కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల దృశ్యాలను, పాత నేరస్తుల రికార్డులను పరిశీలించిన పోలీసులు, వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన బూరుగుపల్లి స్వామి మరియు బూరుగుపల్లి మల్లేష్‌లను అనుమానితులుగా గుర్తించారు. ఈరోజు ఉదయం పిడ్చేడ్ వైపు నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వద్దకు పల్సర్ బైక్‌పై వస్తున్న వీరిని పోలీసులు తనిఖీ చేయబోగా, మల్లేష్ పారిపోయాడు. స్వామిని అదుపులోకి తీసుకుని విచారించగా, పల్సర్ వెహికల్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో దొంగిలించిన మరో 7 బైకుల వివరాలను వెల్లడించాడు. స్వాధీనం చేసుకున్న వాహనాలు (మొత్తం 8) గజ్వేల్ పి.ఎస్ పరిధి: 01 పల్సర్, 02 ప్యాషన్ ప్లస్ (మొత్తం 3) గౌరారం పి.ఎస్ పరిధి: 02 ప్యాషన్ ప్లస్‌లి మెదక్ టౌన్ పి.ఎస్ పరిధి: 01 ప్యాషన్ ప్లస్ లి నార్సింగి పి.ఎస్ పరిధి: 01 **TVS XL** చేగుంట పి.ఎస్ పరిధి: 01 ప్యాషన్ ప్లస్ ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన గజ్వేల్ ఎస్ హెచ్ఓ వి. రవి కుమార్, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, ఎస్సైలు ప్రేమ్ దీప్, మరియు క్రైమ్ సిబ్బంది (వెంకటేష్, రవి, దివ్య, స్వామి, వెంకన్న)లను ఏసిపి నరసింహులు గారు ప్రత్యేకంగా అభినందించారు. గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ "పాత మోటార్ సైకిళ్ల లాక్ సెట్లు అరిగిపోవడం వల్ల ఇతర తాళాలతో సులభంగా తెరుచుకునే ప్రమాదం ఉందని , దొంగతనాలకు తావు లేకుండా పాత వాహనాలకు కొత్త లాక్ సెట్లు వేయించుకోవాలని ప్రజలను కోరుతున్నాము

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...

**-రాష్ డ్రైవింగ్ ప్రమాదకరం...**
**-ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి...**
**-మైనర్లు వాహనాలు నడపవద్దు...**
**-గజ్వేల్ సిఐ రవికుమార్...**



**గజ్వేల్, మార్చ్ 9, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు చదువుకునే పాఠశాలలు విద్యాలయాల వద్ద, పలువురు యువకులు ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాద భరితంగా వివిధ భంగిమల్లో ద్విచక్ర వాహనాలను నడిపిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పలువురు యువకులను ఉద్దేశించి వారి వీడియోలను సోమవారం వివిధ సోషల్ మీడియా గ్రూపుల్లో గజ్వేల్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్తలు పోస్ట్ చేశారు ఈ విషయాన్ని గమనించిన గజ్వేల్ సిఐ రవికుమార్ పోలీస్ బృందంతో వెళ్ళి రాష్ డ్రైవింగ్ చేస్తూ వీడియోలు తీసిన యువకులను వెంటనే అదుపులోకి తీసుకొని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు, ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే, చట్టపరమైన చర్యలు చేపడతామని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు, కాగా ద్విచక్ర వాహనాన్ని రాష్ గా నడిపిస్తూ ప్రమాద భరితంగా ఇతరులకు ఇబ్బంది పెట్టే విధంగా వీడియోలు తీసిన యువకులను వెంటనే పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టిన సీఐ రవికుమార్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## పార్శికుంటకు హద్దులు ఏర్పాటు చేయాలి



**- జిల్లా కలెక్టర్ హైమావతిని....**
**-కోరిన జంగం రమేష్ గౌడ్ ....**

**గజ్వేల్ మార్చ్ 9 మన వార్త ప్రతినిధి** గజ్వేల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని రాజిరెడ్డిపల్లి రోడ్డులోని పార్శికుంటకు హద్దులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగం రమేష్ గౌడ్ జిల్లా కలెక్టర్ హైమావతిని కోరారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. తక్షణమే కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూడ పార్శికుంట ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందని, వెంటనే సరిహద్దులు గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా రాజిరెడ్డిపల్లి కట్టపై నుంచి రాజిరెడ్డిపల్లికి వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తుందని, వెంటనే శుభ్రం చేయాలని కోరినట్లు తెలిపారు. పార్శికుంట సుందరీకరణ చేపట్టాలని కోరగా, కలెక్టర్ ఇందుకు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. వారితో స్థానిక వార్డు నాయకులు ఉన్నారు.

# రాములోరి గుడి ఆదాయానికి గండి..



–దేవాదాయ అధికారులకు ఫిర్యాదు...

**ఇల్లందకుంట, మార్చి 09( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గశీ ఇల్లందకుంటలోని అపర బద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై దేవస్థానం పాలకవర్గం సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌తో పాటు వరంగల్ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని,దేవస్థానం వ్యవహారాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ అపర బద్రాద్రి దేవస్థానానికి శాశ్వత కార్యనిర్వాహణ అధికారిని నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన పలు అంశాల్లో పారదర్శకత లేకపోవడంతో భక్తులు, గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దేవస్థానానికి చెందిన స్థలాలను లీజుకు ఇస్తూ ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన ఆరోపించారు. అలాగే లడ్డు, పులిహోర తయారీ పనులను సంవత్సరాలుగా ఒకే వ్యక్తికి అప్పగించడం వల్ల నాణ్యత లోపించిందని భక్తులు చెబుతున్నారని తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో జరిగే వివాహ కార్యక్రమాలకు సంబంధించి అధికారిక రసీదులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. దీనివల్ల ఆలయ ప్రతిష్ఠ దెబ్బతింటోందని అన్నారు. ఇదిలా ఉండగా దేవస్థానానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిగా కూలిపోయినా పునర్నిర్మాణంపై ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సుమారు రూ.10 లక్షల వరకు నిధులు వచ్చినప్పటికీ పనులు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన ఆదాయం, తహసీల్దార్ కార్యాలయం నుండి వచ్చిన రూ.11,649 ఆదాయానికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడించడం లేదని తెలిపారు. 2024–25 సంవత్సరానికి సంబంధించిన మహోత్సవాల హుండీ లెక్కలు కూడా ఇప్పటివరకు భక్తులకు, కమిటీకి తెలియజేయలేదని అన్నారు. దేవస్థానం కమిటీ నిర్ణయాలను పక్కన పెట్టి, కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇద్దరు అధికారులు వాళ్లదే అన్నట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని చైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ పరిస్థితులు భక్తులకు, గ్రామస్తులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అందువల్ల దేవస్థానంలో జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం పాలకవర్గం జిల్లా కలెక్టర్‌తో పాటు వరంగల్ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌లను కోరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘమిత్ర సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ...



**ఇల్లంతకుంట, మర్చి 9(మనవార్త )**ఇల్లంతకుంట మండలంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బూజునూరు గ్రామంకు చెందిన సంఘమిత్ర సొసైటీ ఫౌండర్ సరిగోమ్ముల హరిప్రసాద్ ఎన్.ఆర్.ఐ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఇల్లంతకుంట,సిరిసేడు, కనగర్తి,మల్యాల,రాచపల్లి పాఠశాలల్లో ఈ పరికరాలు అందజేయగా ముఖ్యఅతిథిగా ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరికొమ్ముల మనోహర్,మంద శివశంకర్,మేకల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బంగారం ధరలు స్థిరం..







**హైదరాబాద్,** బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఈరోజు కొంత ఊరట లభించింది. దేశీయ మార్కెట్లో పసిడి ధరలు ఈరోజు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల రికార్డు గరిష్ఠ స్థాయిలకు చేరుకున్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం కొంత తక్కువ స్థాయిలో ట్రేడవుతుండటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధరలు ఈరోజు తగ్గుముఖం పట్టాయి. స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 72 డాలర్ల మేర పడిపోయి 5077 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ధర కూడా తగ్గింది. స్పాట్ సిల్వర్ ధర సుమారు 4.37 శాతం తగ్గి ఔన్సుకు 80.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో మాత్రం బంగారం ధరల్లో పెద్ద మార్పులు కనిపించలేదు. ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,000గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,63,640గా ఉంది. వెండి ధరలో కూడా పెద్ద మార్పు లేదు. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,90,000 వద్ద కొనసాగుతోంది. ఉదయం నమోదైన ఈ ధరలు మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి మధ్యాహ్నానికి మారే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. అందువల్ల బంగారం లేదా వెండి కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా స్థానిక జ్యువెలర్ల వద్ద తాజా ధరలను తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# పదేళ్లలో 10 ట్రోఫీలే లక్ష్యం మహికా వల్లే ఇదంతా!




**ముంబై,** టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు ఘన విజయం సాధించిన అనంతరం టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన భవిష్యత్తు లక్ష్యాలను వెల్లడించాడు. ఈ విజయం తనలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే పదేళ్లలో భారత జట్టుకు మరిన్ని ట్రోఫీలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ప్రపంచకప్ గెలుపు తన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచిందని, విమర్శలకు ఇది సరైన సమాధానమని ఆయన పేర్కొన్నాడు. హార్దిక్ మాట్లాడుతూ రాబోయే దశాబ్ద కాలంలో ఐసీసీ టోర్నీలు మరియు ఐపీఎల్ కలిపి కనీసం పది ట్రోఫీలు గెలవడమే తన లక్ష్యమని చెప్పాడు. జట్టుతో కలిసి మరిన్ని విజయాలు సాధించాలని తనకు గొప్ప తపన ఉందని, ఈ ప్రపంచకప్ విజయం ఆ దిశగా ముందడుగు అని వివరించాడు. తన వ్యక్తిగత జీవితంపై కూడా హార్దిక్ స్పందించాడు. తన గర్ల్ ఫ్రెండ్ మహికా జీవితంలోకి వచ్చిన తర్వాత తన కెరీర్‌పై మరింత దృష్టి పెట్టాలని ప్రేరణ కలిగిందని తెలిపాడు. విజయాల దిశగా ముందుకు సాగేందుకు ఆమె తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని చెప్పాడు. తన విజయాల్లో జట్టు సభ్యులతో పాటు ఫిజియో, న్యూట్రిషనిస్ట్, ట్రైనర్లు, చెఫ్ వంటి సహాయక సిబ్బంది పాత్ర కూడా ఎంతో ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఇక జట్టులోని యువ ఆటగాళ్లు సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌ల గురించి కూడా హార్దిక్ ప్రశంసలు కురిపించాడు. వారు కష్టపడి మ్యాచ్ విన్నర్లుగా ఎదగడం చాలా ఆనందంగా ఉందని, వారి ప్రతిభ భారత జట్టుకు పెద్ద బలమని అన్నాడు. యువ ఆటగాళ్ల ప్రదర్శనతో టీమిండియా భవిష్యత్తు మరింత బలంగా ఉందని హార్దిక్ పాండ్యా అభిప్రాయపడ్డాడు.

# చమురు ధరల పెరుగుదల ప్రభావం క్షీణించిన రూపాయి విలువ



**ముంబై,** మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం మరియు ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. దీని ప్రభావంతో భారత రూపాయి విలువ సోమవారం ట్రేడింగ్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే గణనీయంగా పడిపోయింది. డాలర్‌కు రూపాయి విలువ 92.33 వద్దకు చేరుకుని కనిష్ట స్థాయిని తాకింది. గత శుక్రవారం 91.74 వద్ద ముగిసిన రూపాయి ఒక్కరోజులోనే 59 పైసలు క్షీణించడం గమనార్హం. దేశీయంగా చమురు అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగినప్పుడు రూపాయి విలువపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముడి చమురు ధర ఒక్కసారిగా 117 డాలర్లకు చేరడంతో రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే మార్కెట్లో ప్లాస్టిక్ వస్తువులు మరియు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. డాలర్ బలపడటం వల్ల భారత్ దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరగడం సహజమని, దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడి ఖర్చులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా ఇంధన ధరలు పెరిగితే ఆహార పదార్థాల ధరలపై కూడా దాని ప్రభావం కనిపించే అవకాశముంది. ఉత్పత్తి వ్యయం పెరగడంతో కంపెనీలు తమ వస్తువుల ధరలను పెంచే పరిస్థితి ఏర్పడవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా రూపాయి విలువ మరింత పడిపోకుండా నియంత్రించేందుకు భారత రిజర్వ్ బ్యాంక్ మార్కెట్లో జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించినట్లు సమాచారం. ప్రస్తుతం రూపాయికి 91.10 వద్ద మద్దతు ఉన్నప్పటికీ, ఒత్తిడి కొనసాగితే అది 93.00 స్థాయికి కూడా చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గే వరకు స్టాక్ మార్కెట్లలో కూడా ఒడిదుడుకులు కొనసాగవచ్చని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అలాంటి మగవాళ్లను వదిలే ప్రసక్తే లేదు


## వరలక్ష్మి సంచలన వ్యాఖ్యలు



**చెన్నై,** తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన నటి వరలక్ష్మి శరత్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన 'సరస్వతి' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే లైంగిక దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని వరలక్ష్మి పేర్కొన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని అసలు వదిలిపెట్టకూడదని, వారికి సాధారణంగా విధించే శిక్షలు సరిపోవని ఆమె అన్నారు. చిన్నారులను హింసించే వ్యక్తులకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలని, సమాజంలో అలాంటి నేరాలు చేయాలనే ఆలోచనకే భయపడే పరిస్థితి రావాలని ఆమె వ్యాఖ్యానించారు. తాను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ వంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టాలు తీసుకొస్తానని వరలక్ష్మి అన్నారు. అలాంటి చట్టాలు అమల్లో ఉంటే నేరాలు చేసే ముందు వారు వందసార్లు ఆలోచిస్తారని పేర్కొన్నారు. సమాజంలో నేరాలపై భయం పెరగడం కూడా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. అదే సమయంలో చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా చెప్పేలా వారికి ధైర్యం, నమ్మకం కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన 'సరస్వతి' సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఈ చిత్రంతో ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

# 'రామాయణం'పై సోషల్ మీడియాలో కొత్త చర్చ..






**ముంబై,** భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ అంచనాలు నెలకొన్న ప్రాజెక్టుల్లో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న 'రామాయణం' చిత్రం ఒకటి. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో, నటి సాయి పల్లవి సీతాదేవి పాత్రలో నటిస్తున్న ఈ సినిమా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఫోటో ఈ సినిమాపై కొత్త చర్చకు దారి తీసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ ఫోటోలో రణబీర్ కపూర్ పక్కన సాయి పల్లవి కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని చూసిన కొందరు నెటిజన్లు సాయి పల్లవి సీత పాత్రకు సరిపోలేదని విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె లుక్ ఆ పాత్రకు అనుగుణంగా లేదని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఈ ఫోటో చుట్టూ పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. అయితే మరోవైపు ఈ ఫోటో నిజంగా సినిమా నుంచి లీక్ కాలేదని, అది కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించిన చిత్రం కావచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చిత్రాలు నిజమా కాదా అన్న సందేహాలు ఎక్కువగా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైరల్ అవుతున్న ఆ ఫోటో అసలు సినిమా షూటింగ్‌కు సంబంధించినది కాకపోవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు హాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్‌తో పాటు భారతీయ దిగ్గజ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇద్దరు అంతర్జాతీయ స్థాయి సంగీత దర్శకులు కలిసి పని చేయడం ఈ ప్రాజెక్ట్‌కు మరింత ప్రత్యేకతను తీసుకొస్తోంది. అత్యాధునిక సాంకేతికత, విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. భారతీయ పురాణాల్లో అత్యంత ప్రాధాన్యం ఉన్న రామాయణాన్ని ప్రపంచ స్థాయిలో ప్రేక్షకులకు అందించాలనే లక్ష్యంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ భారీ చిత్రాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# కప్ గెలిచాక ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ భావోద్వేగం



**అహ్మదాబాద్,** నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి టీమిండియా టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్‌ను గెలుచుకున్న నేపథ్యంలో భారత యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ భావోద్వేగానికి గురయ్యారు. ఈ చారిత్రాత్మక విజయానంతరం వారిద్దరూ తమ అనుభూతులను పంచుకున్న వీడియోను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) విడుదల చేసింది. ఈ సందర్భంగా ఇషాన్ కిషన్ మాట్లాడుతూ ఆతిథ్య దేశం టీ20 ప్రపంచకప్ గెలవడం ఇదే తొలిసారి అని గుర్తు చేశాడు. టోర్నీ మొత్తం జట్టు సభ్యులు ఒకరికొకరు అండగా నిలబడి ఆడినందువల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ తీవ్ర నిరాశకు గురై కన్నీళ్లు పెట్టుకున్నామని, అయితే ఇప్పుడు ఆ బాధను ఈ విజయంతో మర్చిపోయామని తెలిపాడు. సపోర్ట్ స్టాఫ్, జట్టు సభ్యులందరి కృషితోనే ఈ ట్రోఫీని గెలుచుకున్నామని ఇషాన్ ఆనందం వ్యక్తం చేశాడు. అభిషేక్ శర్మ మాట్లాడుతూ ఈ టోర్నీలో ఒక దశలో తాను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డానని, అయితే ఆ సమయంలో జట్టు తనకు పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పాడు. కోచ్‌లు, సహచర ఆటగాళ్లు ఎప్పుడూ తనకు ధైర్యం చెప్పారని, ఎలాంటి పరిస్థితుల్లోనూ తనను ఒంటరిగా వదిలేయలేదని తెలిపాడు. ప్రపంచకప్ గెలవడం తన కెరీర్‌లో అత్యుత్తమ క్షణమని అభిషేక్ భావోద్వేగంతో చెప్పాడు. పరుగులు రాకపోయినా అభిషేక్ చాలా పాజిటివ్‌గా ఉండేవాడని, ఇతర ఆటగాళ్లకు కూడా సహాయం చేసేవాడని ఇషాన్ కిషన్ ప్రశంసించాడు. గత ప్రపంచకప్ మ్యాచ్‌లను ఇంట్లో కూర్చుని చూసిన తాను, ఇప్పుడు స్వయంగా ఆడి ప్రపంచకప్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా అనిపిస్తోందని అభిషేక్ శర్మ పేర్కొన్నాడు. టీమిండియా ఈ విజయంతో అభిమానులలో ఆనందాన్ని నింపింది.

# యువ ఆటగాళ్ల ప్రదర్శనతో టీమిండియా

## భవిష్యత్తు మరింత బలం



**ముంబై,** టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు ఘన విజయం సాధించిన అనంతరం టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన భవిష్యత్తు లక్ష్యాలను వెల్లడించాడు. ఈ విజయం తనలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే పదేళ్లలో భారత జట్టుకు మరిన్ని ట్రోఫీలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ప్రపంచకప్ గెలుపు తన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచిందని, విమర్శలకు ఇది సరైన సమాధానమని ఆయన పేర్కొన్నాడు. హార్దిక్ మాట్లాడుతూ రాబోయే దశాబ్ద కాలంలో ఐసీసీ టోర్నీలు మరియు ఐపీఎల్ కలిపి కనీసం పది ట్రోఫీలు గెలవడమే తన లక్ష్యమని చెప్పాడు. జట్టుతో కలిసి మరిన్ని విజయాలు సాధించాలని తనకు గొప్ప తపన ఉందని, ఈ ప్రపంచకప్ విజయం ఆ దిశగా ముందడుగు అని వివరించాడు. తన వ్యక్తిగత జీవితంపై కూడా హార్దిక్ స్పందించాడు. తన గర్ల్ ఫ్రెండ్ మహికా జీవితంలోకి వచ్చిన తర్వాత తన కెరీర్‌పై మరింత దృష్టి పెట్టాలని ప్రేరణ కలిగిందని తెలిపాడు. విజయాల దిశగా ముందుకు సాగేందుకు ఆమె తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని చెప్పాడు. తన విజయాల్లో జట్టు సభ్యులతో పాటు ఫిజియో, న్యూట్రిషనిస్ట్, ట్రైనర్లు, చెఫ్ వంటి సహాయక సిబ్బంది పాత్ర కూడా ఎంతో ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఇక జట్టులోని యువ ఆటగాళ్లు సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌ల గురించి కూడా హార్దిక్ ప్రశంసలు కురిపించాడు. వారు కష్టపడి మ్యాచ్ విన్నర్లుగా ఎదగడం చాలా ఆనందంగా ఉందని, వారి ప్రతిభ భారత జట్టుకు పెద్ద బలమని అన్నాడు. యువ ఆటగాళ్ల ప్రదర్శనతో టీమిండియా భవిష్యత్తు మరింత బలంగా ఉందని హార్దిక్ పాండ్యా అభిప్రాయపడ్డాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com